

సూర్య
వేటి దినపత్రిక
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,21 జనవరి 2026
8 పేజీలు


## ఏలూరు ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై

# మంత్రి 'కొలుసు'అగ్రహం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసిబ్బంది నిర్లక్ష్యంపై రాష్ట్రగృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 14 రోజుల క్రితం మహిళకు డెలివరీ చేసిన వైద్యులు. కుట్లు విడిపోయి 5రోజులైనా,ఆసుపత్రిలో బాధితురాలికి వైద్య సిబ్బంది కుట్లు వేయకపోవడంతో బాలింత సుబ్బలక్ష్మి నరకయాతనను తెలుసుకున్న మంత్రి పార్థసారధిజరిగిన సంఘటనపై ఆసుపత్రి వైద్యులను ఫోన్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితురాలికి అత్యవసరంగా వైద్య సేవలందించాలని ఆసుపత్రి ఆర్.ఎం.ఓని మంత్రి ఆదేశించారు. జరిగిన సంఘటనపై విచారణ చేసి,బాధిత మహిళకు వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బందిపైచర్యలుతీసుకోవాలనివైద్యశాఖ అధికారులను మంత్రి పార్థసారధి ఆదేశించారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ ప్రాధాన్యతని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతని నిర్లక్ష్యం చేసి, నిరుపేదలకు వైద్య సేవలందించడంలో అలసత్వం వహించేవారిని ఉపేక్షించేది లేదన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పనితీరుపై సవివరమైన నివేదిక అందించాలని డిసిహెచ్ఎస్‌ను మంత్రి ఆదేశించారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్షాళనకు చర్యలు తీసుకోవాలని, విధులపట్ల నిర్లక్ష్యం వహించే వైద్యులు, వైద్య సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖాధికారులను మంత్రి పార్థసారధి ఆదేశించారు.

## ఘనంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి

# ఆత్మార్పణ దినోత్సవం

- రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి నిమ్మల దంపతులు





**వాసవిపెనుగొండ,మేజర్‌న్యూస్:**వాసవి పెనుగొండలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా తొలుత ఆలయ మర్యాదలతో మంత్రి రామానాయుడు దంపతులకు,శాసనసభ్యులు పితాని సత్యనారాయణకు వేదపండితులు స్వాగతం పలకగా వీరు ప్రభుత్వం తరపునఅమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ మంత్రి నిమ్మల రామానాయుడు దంపతులను, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణలను ప్రత్యేకంగా సత్కరించారు. వాసవిపెనుగొండ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వివిధ రాష్ట్రాలు,జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులుతరలివచ్చిఅమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ

- తరువాయి 2లో..

## ఏలూరు జాతర మహోత్సవాలకు

# పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు

- ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి
- ఎమ్మెల్యే,మేయర్‌తో కలిసి అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం ఏలూరు జాతర మహోత్సవాలు ఏర్పాట్లపై జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి,ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), నగర మేయర్ షేక్ నూర్జహాన్ సంయుక్తంగా సంబంధిత అధికారుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు నగరంలో అత్యంత వైభవంగా జరిగే జాతర మహోత్సవాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించారు. జాతర లో భక్తులు పెద్దఎత్తున పాల్గొనే అవకాశం ఉన్న దృష్ట్యా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలన్నారు.

- తరువాయి 2లో..

# సూరప్పగూడెంకు చెందిన యువకుడి హత్య

- క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్‌తో లోతైన దర్యాప్తు
: సిఐ విల్సన్,ఎస్ఐ మదీన భాష





**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు శివారులోని గుండుగొలను-కొవ్వూరు జాతీయ రహదారి సర్వీస్ రోడ్లో జరిగిన యువకుడి హత్య ఘటన స్థానికంగా కలకలం రేపింది. తొలుత అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు ప్రాథమిక విచారణలోనే హత్య కేసుగా నిర్ధారణకు వచ్చారు. ఈ ఘటనపై లోతైన దర్యాప్తు చేపట్టారు. భీమడోలు మండలం సూరప్పగూడెం గ్రామానికి చెందిన వెజ్జు రమేష్. అతని స్నేహితుడు శ్రీనివాస్ సోమవారం రాత్రి కారులో గ్రామసమీపంలోని హైవే సర్వీస్ రోడ్డుకు వెళ్లారు. కొద్దిసేపటికి రమేష్‌ను రోడ్డుపై వెళ్తున్న కారు ఢీ కొట్టిందని శ్రీనివాస్ స్నేహితులకు, గ్రామస్థులకు సమాచారం అందించాడు. దీంతో సన్నిహితులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం

- తరువాయి 2లో..

# ఉలిక్కిపడిన ఉండి ప్రజలు - కలకలం రేపిన జంట హత్యలు..?









- రైల్వే స్టేషన్ ఎదురుగా పంట పొలాల్లో పురుషుని మృతదేహం
- ఇంట్లో మంచానికి కట్టేసి ఉన్న మహిళ మృతదేహం
- డిఎస్పీ రఘువీర్ ఆధ్వర్యంలో కేసు ముమ్మర దర్యాప్తు

**ఉండి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఉండిలో నిమ్మన్నపేటలో గత కొంతకాలంగా సహజీవనం చేస్తున్న జంట సోమవారం హత్యకు గురయ్యారు. ఉండి రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న పంట పొలాల్లోని పురుషుని మృతదేహం గుర్తించిన పోలీసులు మృతుడు కాపురం ఉంటున్న ఇంటిలో మహిళ మృతదేహాన్ని గుర్తించారు. ఉండిలో కలకలం రేపిన ఈ సంఘటనతో ఉండి గ్రామ ప్రజలు ఉలిక్కిపడ్డారు. జంట హత్యలకు సంబంధించి స్థానికులు, పోలీసులు, అందించిన వివరాలు ప్రకారం పాలకోడేరు మండలం గుత్తులవారి పాలెం గ్రామానికి చెందిన దొంగ సుబ్బారావుకు (47) అదే ప్రాంతానికి చెందిన విజయలక్ష్మితో గత కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉంది. గత ఏడాది జూలై నెలలో వీరిద్దరని ఒకే గదిలో గుర్తించిన సుబ్బారావు భార్య వారిని నిలదీసి పెద్దలలో పెట్టడం జరిగింది. దీనిపై పెద్దలు పంచాయితీ పెట్టి వీరిద్దరిని చెట్టుకు కట్టేసి శిక్షించినట్లు పోలీసుల విచారణలో తేలింది. అప్పటినుంచి సుబ్బారావు తన భార్య పిల్లలను వదిలి ఉండి నిమ్మలపేటలోని ఒక ఇల్లు అద్దెకి తీసుకొని కాపురం ఉంటున్నాడు.

- తరువాయి 2లో..

# ఏలూరు జాతర మహోత్సవాలకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు

గత ఏర్పాట్లను పరిగణలోకి తీసుకుని ఈసారి జరగబోయే జాతర మహోత్సవాలను విజయవంతం చెయ్యాలని అన్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రక్షిత మంచినీరు, పారిశుధ్యం, నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా, రవాణా, జనరేటర్లు, టిపిటాప్ పందిర్లు, అవసరమైన చోట వైద్య శిబిరాలు, ట్రాఫిక్ నియంత్రణ, తదితర మౌలిక వసతులను సమకూర్చాలని అన్నారు. రహదారులుపై ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు, పార్కింగు ప్రదేశాలు, పట్టిష్టమైన భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలన్నారు. ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటుచేసి 24 గంటలు పనిచేసేలా, టోల్ ఫ్రీ నెంబరు అందరికి తెలిసేలా డిస్ ప్లే చెయ్యాలని అన్నారు.అంబులెన్స్, అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. జేబుదొంగలను, ఆకతాయిలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామ,వార్డు సచివాలయంలో మహిళా పోలీసులను, యన్ సిసి, యన్ యస్ యస్ వాలంటీర్లను పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలన్నారు. ఎమ్మెల్యే బడేటి మాట్లాడుతూ జాతర కమిటీ నిర్వాహకులు, పోలీసులు సమన్వయం చేసుకుంటే జాతర విజయవంతం అవుతుంది అన్నారు. ఏలూరు జాతర సందర్భంగా ఎవరు కూడా సంక్రాంతి పండుగ కూడా చేసుకోలేదని అన్నారు.ఇంకా కావలసిన ఏర్పాట్లు, సీసీ కెమెరాలు ఎన్ని కావాలో ముందుగా తెలియ జేసినట్లయితే యుద్ధ ప్రాతిపదికన జిల్లా యంత్రాంగం సహకారంతో పూర్తి చేస్తానన్నారు. జనవరి 25,26 తేదీలు అమ్మవారికి కుంభం పోయుట,అమ్మవారు ఊరేగింపులు తూర్పువీధి, దక్షిణపు వీధి, పవర్ పేట, లక్ష్మీవారపు పేట, ఆదివారపు పేటలు అయిదు ప్రదేశాలు ఉన్నాయని తెలిపారు. ఫిబ్రవరి 1, 2 తేదీలు కుంభం పొయ్యుట, అమ్మవారు ఊరేగింపులు పడమర వీధిలో మాత్రమే జరుగుతాయని తెలిపారు. ఫిబ్రవరి 8, 9 తేదీలలో కుంభం పొయ్యుట, అమ్మవారు ఊరేగింపులు తంగేళ్లపూడిలో మాత్రమే జరుగుతాయని జిల్లా కలెక్టరుకు వివరించారు. ఇందుకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లకు సహకరించాలని కోరారు. మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఏడేళ్లకు ఒకసారిజరిగే ఏలూరు అమ్మవారి జాతర మా పాలకవర్గంలో జరగడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.జాతర విజయవంతం అయ్యేలా నగరపాలక సంస్థ తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఇంకా అవసరమైన ఏర్పాట్లను చెయ్యుటకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, ఏలూరు ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాప్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమృతం, డిసిహెచ్ యస్ డా.బి. పాల్ సతీష్ కుమార్, సెట్ వేల్ సిఇవో కె.యస్. ప్రభాకర రావు, డియస్పి డి.శ్రావణ్ కుమార్, జిల్లా టూరిజం మేనేజరు యస్. పట్టాభి రామన్న, తహశీల్దారు కె.గాయత్రీదేవి, ఏయంసి చైర్మన్, పవరపేట జాతర కమిటీ కన్వీనరు మామిళ్ళపల్లి పార్థసారథి, జాతర కమిటీ కన్వీనర్లు చోడే వెంకటరత్నం, వంకినేని భానుప్రకాష్, అద్దేపల్లి శ్రీనివాసు, హేమంత్, ఇసుకపల్లి తాతారావు, మాగంటి హేమ, పట్టణ ప్రముఖులు, కమిటీ సభ్యులు, పలుసేవా సంస్థలు ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# చందపర్రు గ్రామంలో మైక్రో ఫిల్టర్ ఏర్పాటు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** మండలంలో చందపట్టు గ్రామంలో త్రాగునీటి వర్సిటీ కోసం రూ 20 లక్షలు నిధులతో మైక్రో ఫిల్టర్ ఏర్పాటుకు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు, పూల పల్లి నుండి సందర్భాలు వరకు సిమెంట్ రోడ్లు వేస్తున్నట్లు చెప్పారు, అలాగే గ్రామంలో స్మశాన వాటికకు కొన్ని అవసరాలు ఉన్నాయని దానిని అవసరమైతే సొంత నిధులతోనైనా పూర్తి చేస్తామని అన్నారు ,తాసిల్దార్ కు మంత్రి ఆదేశాలు జారీ చేశారు, గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి స్లాబ్ వేసే కార్యక్రమం త్వరలో చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఆగరు సొసైటీ అధ్యక్షులు జాన్ డేవిడ్ రాజు, పాలకొల్లు ఏం సి చైర్మన్ కోడి విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు,

# ఫోర్జరీ నేరంపై క్రిమినల్ కేసు నమోదు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లాలోని పాలకొల్లు బుధవారపుపేటకు చెందిన కోరాడ వెంకటరమణమూర్తి అలియాస్ వెంకట్రావు (లేట్) అనే వ్యక్తి కుమారుడు కోరాడ జయశంకర శ్రీనివాస్ తన తండ్రికి శ్రీకాకుళం,పాలకొల్లులో గల కోట్లాది రూపాయల ఆస్తులు ఫోర్జరీ చేసి కొందరు కాజేయడానికి ప్రయత్నిస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదుపై పాలకొల్లు పట్టణ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. 336(3),318(4)ఆర్ /డబ్ల్యూ 3(5)బి ఎన్ఎస్ సెక్షన్స్ ప్రకారం ఎఫ్ఐఆర్ నెంబర్ 210/2025 2025 నవంబర్ 9న కేసుగా నమోదయింది.ఈ మేరకు ఆరోపణలు ఎదుర్కొంటున్నవారికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇది ఇలా ఉండగా ఈ కేసును ఈనెల 19వ తేదీన నరసాపురంలోని అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కోర్టు విచారణకు స్వీకరించి ఎస్ ఆర్ నెంబరు 81/2026, కేటాయించింది. కాగా ఈ కేసు పూర్వపరాలు విచారించి తనకు న్యాయం చేయాలని ఏలూరు రేంజ్ ఐజికి జయశంకర్ శ్రీనివాస్ వినతి పత్రాన్ని పంపారు. ఈ విషయాన్ని ఏలూరులో సూర్య ప్రతినిధికి వివరించారు.తన తండ్రి కోరాడ వెంకటరమణమూర్తికి చెందిన స్థలాలు, పొలాలు, వ్యాపార సంస్థలను కోరాడ గోవింద రాజులు,కోరాడ రాజేశ్వరరావు అనే వారు స్వాధీనం చేసుకోవడానికి తన తండ్రి సంతకం ఫోర్జరీ చేశారని

ఫిర్యాదులో పేర్కొన్నారు. తన తండ్రి జీవించి ఉన్నప్పుడే ఆయన సంతకం ఫోర్జరీ చేశారని వివరించారు.ఈ విషయాన్ని తన తండ్రి రమణమూర్తి 2020లో శ్రీకాకుళంలోని ది. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఫిర్యాదు చేశారని వివరించారు. దానికి ఓ.ఎస్.నెంబర్.49/2020 కేటాయించబడిందని పేర్కొన్నారు.ఆ సంతకం తనది కాదని, దీనిని చేతి వ్రాత నిపుణలకు పంపి వాస్తవాలు నిగ్గు తేల్చాలని, తన ఆస్తులు పరిరక్షించాలని ఆయన కోరారని వివరించారు.ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఇతర పోలీస్ అధికారులకు, అదేవిధంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఇతర పోలీస్ అధికారులకు కూడా ఫిర్యాదు పత్రాలు పంపినట్టు జయశంకర శ్రీనివాస్ వెల్లడించారు. తనకు రక్షణకల్పించాలని పోలీసు యంత్రాంగానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

# మిడ్ వైఫ్ వైద్యులు మాసగిరి చల్లాలమ్మ మృతి





**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** పొలమూరు గ్రామానికి చెందిన స్థానిక మిడ్ వైఫ్ వైద్యులు మాసగిరి చల్లాలమ్మ (86) సోమవారం మృతి చెందారు.గ్రామంలో వందలాది గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ లేకుండా ఫ్రీ డెలివర్లి (పురుడు) పోసిన తల్లి బిడ్డలను క్షేమంగా చూసిన తల్లి చల్లాలమ్మ. పుట్టిన రోజు నుండి పసి పిల్లలకు ఆరు నెలల పాటు స్నానం చేయించడం సాంబ్రాణి పొగతో తడిసిన తలను ఆరబెట్టి ,పిల్లలు ఆరోగ్యాన్ని సంరక్షించడంలో ప్రముఖ పాత్ర పోషించే ఆమె మృతి పట్ల పలువురు విచారం వ్యక్తంచేశారు.ఆమెకు భర్త, నలుగురు పిల్లలు, మనుమలు, మనుమరాండ్రు ఉన్నారు.గ్రామ ప్రజలందరూ ఈమె మృతి చెందిన వెంటనే పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వైసిపి నాయకులు చింత పల్లి గురుప్రసాద్, సిపిఎం నాయకులు కేతా గోపాలన్,ఐద్వా నాయకులు కేతా పద్మజ, తదితరులు ఆమెకు నివాళులు తెలిపారు.

## ఘనంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

మొదటిపేజి తరువాయి

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించడం ఎంతో గర్వకారణమన్నారు.పెనుగొండను వాసవి పెనుగొండగా ప్రభుత్వం పేరు మార్చి ఆర్యవైశ్యులపై ఉన్న ప్రేమను చాటుకున్నాం అన్నారు.ప్రభుత్వం ఆర్యవైశ్యుల అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వాసవి అమ్మవారి సందేశం ఏకులానికో,మతానికో పరిమితం కాదని,సమాజంలో శాంతి,ఐక్యత, సత్య మార్గం నిలవాలని మంత్రి డాక్టర్ నిమ్మల రామా నాయుడు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి,దేవాదాయ శాఖ ఆర్‌జెసి వి.త్రినాథరావు,డిసి రమేష్‌బాబు,జిల్లా దేవాదాయ శాఖ అధికారి సూర్య ప్రకాష్,రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ పరేపల్లి రాకేష్,పెనుగొండ తహసిల్దార్ అనిత కుమారి,ఎంపీడీవో టి.సూర్య నారాయణమూర్తి, సర్పంచ్ నక్క శ్యామల సోనీ,ఆలయ ఈవో గుబ్బల రామ పెద్దింట్లరావు, ఆలయ ప్రధాన అర్చకులు కోట సుబ్రమణ్యం, వివిధ శాఖల అధికారులు, స్థానిక కూటమి నాయకులు, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సూరప్పగూడెంకు చెందిన యువకుడి హత్య

మొదటిపేజి తరువాయి

అందించారు.భీమడోలు సీఐ యూజే విల్సన్ ,ఎస్సై మదీన భాష సంఘటన స్థలానికి చేరుకుని ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు. మృతుడి సోదరుడు మణికంఠ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టి ఇది రోడ్డు ప్రమాదం కాదని.హత్య అని నిర్ధారణకు వచ్చారు. ఈఘటనపై క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్‌తో లోతైన దర్యాప్తు చేపట్టామని సీఐ విల్సన్ తెలిపారు.

### ఉలిక్కిపడిన ఉండి ప్రజలు - కలకలం రేపిన జంట హత్యలు..?

మొదటిపేజి తరువాయి

ఇదిలా ఉండగా గత ఆదివారం విజయలక్ష్మి తాను చర్చికి వెళుతున్నట్లుగా కుమార్తెకు చెప్పి ఉండిలో సుబ్బారావు ఉంటున్న ఇంటికి వచ్చేసింది. అయితే తన తల్లి ఎంత సమయమైనా రాకపోవడంతో ఆమె కుమార్తె పోలీస్ స్టేషన్లో తన తల్లిపై మిస్సింగ్ కేసు పెట్టడం జరిగింది. కాగా సోమవారం సుబ్బారావు మృతదేహాన్ని ఉండి రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న పంట పొలాల్లో గుర్తించిన పోలీసులు అతడి మృతదేహం పక్కన పడి ఉన్న మూడు సెల్ ఫోన్లు ,సుబ్బారావు మొలతాడుకు ఉన్న తాళం చెవి ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. సుబ్బారావు మృతదేహం దగ్గర పడి ఉన్న సెల్ ఫోన్ లో ఒకటి విజయలక్ష్మికి చెందినదిగా పోలీసులు గుర్తించారు. విజయలక్ష్మి సెల్ ఫోన్ ను ఫ్లైట్ మోడ్ నుంచి తీయగా కొద్ది సమయంలోనే విజయలక్ష్మి కుమార్తె నుంచి ఫోన్ రింగ్ అయింది.ఆ ఫోను ఆన్సర్ చేసిన పోలీసులకు తాను ఈ ఫోన్ తాలూకా విజయలక్ష్మి కుమార్తెనని, విజయలక్ష్మి కనబడడం లేదని తాను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని పోలీసులకు సమాచారం ఇచ్చింది. దీంతో పోలీసులు కొత్త కోణంలో విచారణ ప్రారంభించి సుబ్బారావు అద్దెకు ఉంటున్న ఇంటిలో పరిశీలించగా అక్కడ మంచానికి తాళ్లతో కట్టిపడేసి ఉన్న విజయలక్ష్మి మృతదేహం కనిపించింది. దీంతో ఖంగు తినటం పోలీసుల వంతు అయింది. దీనిపై రంగంలోకి దిగిన భీమవరం డిఎస్పి రఘువీర్ విష్ణు,ఆకివీడు సీఐ జగదీశ్వర్ రావు దర్యాప్తు ప్రారంభించారు.హత్య కేసుగా నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు విలేకరులు సమావేశంలో తెలియజేశారు.

– ఇది హత్య ...ఆత్మహత్య....?

– సుబ్బారావు, విజయలక్ష్మిల మృతదేహాలను పరిశీలిస్తే ఇది హత్య లేక ఆత్మహత్య అని సందిగ్ధత తలెత్తుతుంది. సుబ్బారావు మృతదేహం పక్కన పడి ఉన్న మూడు సెల్ ఫోన్లు, అతని ఒంటిపై ఉన్న గాయాలను పరిశీలిస్తే ఖచ్చితంగా ఎవరైనా అతనిపై దాడి చేసి హత్య చేసి ఉంటారని తెలుస్తుంది. ఇంటిలో ఉన్న విజయలక్ష్మి మృతదేహానికి కాళ్లు వంచి నడుముకు మడత పెట్టి మరల మెడకు మెలేసి గట్టిగా తాళ్లతో కట్టేసి ఉంది. దీనిని పరిశీలిస్తే విజయలక్ష్మినీ సైతం ఎవరైనా హతమార్చారా అని అనుమానం వ్యక్తం అవుతుంది.

విజయలక్ష్మిను హతమార్చి ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు వీలుగా గదిలో పెట్టే తాళం వేసి ఆ తాళాన్ని సుబ్బారావు మొలతాడుకు కట్టేసి ఉంటారని పలువురు అనుమానిస్తున్నారు.అయితే సుబ్బారావు విజయలక్ష్మి మృతి కేసును హత్య కేసు గానే నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ప్రజల వద్దకే పోలీస్ సేవలు : కొత్తగూడెంలో పోలీసుల పల్లెనిద్ర





**చాట్రాయి,మేజర్‌న్యూస్:** ప్రజల వద్దకే పోలీస్ సేవలు అందించటం కోసం మండలంలోని కొత్తగూడెంలో పోలీసుల పల్లి నిద్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు నూజివీడు రూరల్ సీఐ కే రామకృష్ణ తెలిపారు. సోమవారం రాత్రి కొత్తగూడెం గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై, ఆన్లైన్ గేమ్స్ వల్ల నష్టపోతున్న విధానాల గురించి యువకులకు అవగాహన కల్పించారు.అసాంఘిక కార్యకలాపాలకు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. సైబర్ మోసాలకు గురైన సమయంలో సైబర్ హెల్ప్ లైన్ 1930 కి సమాచారం అందించాలన్నారు. ఆపద సమయాల్లో 112 కి ఫోన్ చేస్తే 15 నిమిషాలలోనే తక్షణ సహాయం పోలీసుల నుండి అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలు, నేరాలను నివారించవచ్చన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు, ఇసుక అక్రమ రవాణా నిలుపుదల కోసం 1972 కు సమాచారం అందించాలన్నారు. ఇప్పటికే చాట్రాయి ఎస్ఐ డి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజల భద్రత కోసం పోలీసు వ్యవస్థ పనిచేస్తుందన్నారు. ఎస్ ఐ డి రామకృష్ణ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు లైసెన్సులు కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు ఉపయోగం వలన ప్రమాదాలలో ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చు అని, మీ మీ వాహనాలకు సరైన పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. పోలీసులు, గ్రామస్తులు ఐక్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలి

### – మాస్ కాపీయింగ్ జరగకుండా పరీక్షలు : డిఆర్ఓ



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈనెల 21వ తేదీ నుండి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పగడ్బందీగా నిర్వహించాలని డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి అధికారులు ఆదేశించారు. కలెక్టరేట్ డిఆర్‌వోచాంబర్ లో మంగళవారం డి.ఆర్.ఓ బి.శివన్నారాయణ రెడ్డి ఇంటర్ పరీక్షలు నిర్వహణపై రెవెన్యూ, పోలీస్, ఎడ్యుకేషన్, ఆర్టీసీ, మెడికల్, పోస్టల్, మున్సిపల్, ఎలక్ట్రికల్, పంచాయితీ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 53 పరీక్ష కేంద్రాల్లో ఈ నెల 21వ తేదీ నుండి మార్చి 24వ తేదీ వరకు పరీక్షలకు 37,841 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు అన్నారు. పరీక్ష కేంద్రాల హాలులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన వసతులు కల్పించాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్తు, ఫ్యాన్లు, శుభ్రత వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ప్రశ్నాపత్రాల పంపిణీ నుంచి జవాబు పత్రాల సేకరణ వరకు అన్ని చర్యలు కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఐఈఓ జి.ప్రభాకర్ రావు, డిఈసిలు కె.వి.రామారావు, వి.కె.మల్లేశ్వరరావు, బి.నారాయణ రావు, సి హెచ్ ప్రభువరం, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్‌జిఎస్ పేరు రద్దుకు నిరసన



**భీమడోలు,మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం పేరు రద్దుకు నిరసనగా సిపిఎం. ఆధ్వర్యంలో మండలంలోని పోలసానిపల్లి గ్రామంలో మంగళవారం ఇంటింటికి కరపత్రాల పంపిణీ, గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం ఏలూరు కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.లింగరాజు ప్రసంగించారు. పాత చట్టం వల్ల కలిగే ప్రయోజనాలు, పేరు మార్చి నూతనంగా అమలు చేస్తున్న ఉపాధి హామీ చట్టం వల్ల. కలిగే ఇబ్బందులు గురించి వివరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల ఆర్గనైజర్ కట్టా భాస్కర రావు పాల్గొన్నారు.

# జిల్లాలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు

### – ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో జెడ్‌పి చైర్ పర్సన్ పద్మశ్రీ సమీక్ష



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ క్యాంపు కార్యాలయములో చైర్ పర్సన్ ,సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఇ), ఆర్‌డబ్ల్యూఎస్ (గ్రామీణ త్రాగునీటి సరఫరా) విభాగం వారితో రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలోనూ,సత్యవోలు, చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలకు నిరంతర, సురక్షిత త్రాగునీటి సరఫరా కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలపై చైర్ పర్సన్ అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు.

ముఖ్యంగా గ్రామాలలో ఉన్న త్రాగునీటి చెరువుల పరిరక్షణ, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, అవసరమైన చోట్ల డీసిల్టింగ్,శుద్ధి చర్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. వేసవిలో నీటి అవసరం పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను చైర్ పర్సన్ ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎడ్ల గణేష్ రావు ఛారిటబుల్ ట్రస్ట్ చే కుట్టు మిషన్ అందజేత



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక ఎనిమిదో వార్డు కు చెందిన బత్తుల నాగ మణి కి యడ్ల గణేష్ రావు సేవ ఫౌండేషన్ ద్వారా కుట్టు మిషన్ అందచేశారు, ఆర్థిక ఇబ్బంది వల్ల కుట్టు మిషన్ కొనుక్కునే స్తోమత లేనందున ఫౌండేషన్ చైర్మన్ వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి యడ్ల తాతాజీ దృష్టికి తీసుకురావడంతో స్పందించి కుట్టు మిషన్ అందజేశారు, నాగమణి వారి కుటుంబ సభ్యులు ఆయన దాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో వజ్ర లిల్లి జోగడ ఉమా మహేశ్వరరావు యందం శ్రీను,ఆదిలక్ష్మి, బాలి సాయి, అనిశెట్టి భార్గవ్, పూరి పెంటయ్య, తాడి చరణ్, సిరిరావు నాగరాజు, గంగిరెడ్డి రెడ్డి, పాలపర్తి కృపానాధ్, చెన్ను విజయ్, ప్రసాదుల రాము తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మగూడెం గ్రామంలో పొలం పిలుస్తోంది



**చాట్రాయి, మేజర్ న్యూస్,** మండలంలోని తుమ్మగూడెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి బి శివ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా అధిక విస్తీర్ణంలో వేసిన మొక్కజొన్న పంట దిగుబడికి చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించినట్లు తెలిపారు. అలాగే నానో యూరియా, నానో డీఏపి ఉపయోగాలను, నీటి యాజమాన్య పద్ధతులను గురించి అవగాహన కల్పించారు. కాండం తొలుచు పురుగు, కత్తెర పురుగు, గులాబీ రంగు పురుగు నియంత్రణ గురించి, ఆకు ఎండు తెగులు, తుప్పు తెగులు, కుళ్ళు తెగులు ఆశించిన పంటలను ఎలా గుర్తించాలో రైతులకు తెలిపారు. రైతులు కచ్చితంగా ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వాసవి మాత నామస్మరణతో మార్మోగిన ఆలయం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో ఉన్న వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో శ్రీ ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమ్మవారికి 4654వ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాలు పలరసాలు సుగంధ ద్రవ్యాలతో 108 వెండి కలశాలతో పేరూరి కాశియ్య కుమారుడు వెంకట సత్యనారాయణ వెంకట మాధవి చేత అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసరావు, ఆలయ కార్యదర్శి ఆలపాటి సత్యనారాయణ దంపతులు, వాసవి క్లబ్ ప్రెసిడెంట్, ఆలయ కార్యదర్శి ఆలపాటి కృష్ణ కుమార్ దంపతులు కార్యదర్శి శ్రీధర్ గుప్తా కోశాధికారి పులవర్తి ప్రశాంత్ జోన్ చైర్మన్ పులవర్తి అనిల్ కుమార్ ఆర్యవైశ్య సంఘ పెద్దలు వాసవి క్లబ్ డైరెక్టర్స్ మెంబర్స్ ఫుడ్ కమిటీ మెంబర్స్ ఆర్యవైశ్య మహిళలు వాసవి వనిత క్లబ్ ప్రపంచ ఆర్యవైశ్య మహిళా సంఘం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో పులిహార కేసరి ప్రసాదం పంచిపెట్టడం జరిగింది. వచ్చిన మహిళలందరికీ ఆర్యవైశ్య సంఘం పెద్దలు జాకెట్టు ముక్క పసుపు కుంకు పంచిపెట్టడం జరిగింది.

# గత వైసిపి ప్రభుత్వంలో కమిషన్ల కోసం కక్కుర్తి



– ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ విమర్శలు

**ఇరగవరం,మేజర్ న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వం కమిషన్ల కోసం పనులు చేసి కనీసం అభివృద్ధి అమలు చేయలేని దుస్థితి ఉండేదని ఎమ్మెల్యే రాధాకృష్ణ అన్నారు. గ్రామంలో జలజీవన్ పనుల పేరు చెప్పి రోడ్లను తవ్వేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించారని గుర్తు చేశారు. కమిషన్ల కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనేదానికి కేతావారిపాలెం ఒక నిదర్శనమని అన్నారు. ఇరగవరం మండలం కేతావారిపాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామదర్శిని కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్థానికుల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో గతంలో ప్రజలు విద్యుత్ సమస్యలు ఎదుర్కొనే వారని ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత సమస్యలను పరిష్కరించాలని గుర్తు చేశారు.లో వోల్టేజీ సమస్య పరిష్కారంతోపాటు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. రాబోయే వేసవికాలంలో సైతం విద్యుత్తు సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం ప్రణాళికలు చేపట్టామని అన్నారు. గతంలో కారుమూరి వెంకట నాగేశ్వరరావు మంత్రిగా పనిచేసిన కాలంలో గ్రామాన్ని పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేసి రోడ్లు తవ్వేసి వదిలేసారని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిల్డ్రన్ పార్క్‌కు అంబేడ్కర్ పేరు పెట్టాలి : ఎమ్మెల్యే పులపర్తికి వినతి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం అంబేద్కర్ చౌక్ లో నిర్మిస్తున్న పార్క్ కు డాబిఆర్ అంబేద్కర్ చిల్డ్రన్ పార్క్‌గా నామకరణం చేయాలని అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)ను కోరారు.మంగళవారం వారికార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కోనా జోసెప్, జిల్లా అధ్యక్షులు ఈది రవికుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ చౌక్ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రదేశమని, ఈస్థలాన్ని అంబేద్కర్ వాదులు, స్వచ్ఛంద సంస్థలు,ప్రభుత్వ అధికారులు,వివిధ సామాజికసంస్థలు ప్రజా అవగాహన కార్యక్రమాలు, సామాజిక సంస్కరణ కార్యక్రమాలు రాజ్యాంగ అవగాహన సదస్సులు, స్మారకకార్యక్రమాల నిర్వహణకు విస్తృతంగా వినియోగిస్తున్నార న్నారు. ఇటీవలే అంబేద్కర్ విగ్రహం ఎదురుగా పార్క్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేయడం జరిగిందని,ఆ పార్క్ కు బిఆర్ అంబేద్కర్ చిల్డ్రన్ పార్క్ గా నామకరణం చేయాలని కోరుతున్నామని అన్నారు. అక్కడే రీడింగ్ రూమ్, లైబ్రరీలను కుడా ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని కోరుతున్నామన్నారు. అనంతరం వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఆధార్ రాజు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు వద్దు -చదువే ముద్దు



**భీమవరం,మేజర్ న్యూస్ :** సర్వైవల్ నెట్వర్క్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ ,జిల్లా బాలల సంరక్షణ యూనిట్,మహిళాభివృద్ధి ,శిశువు సంక్షేమ శాఖ వారు సంయుక్తంగా మున్సిపల్ ఆఫీసులో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలందరూ బాల్య వివాహాలు ఆపి తిరిగి వారు స్కూల్‌లో చదువుకునే వారికి అవగాహన కార్యక్రమం కల్పించారు.

వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని మున్సిపల్ ఎడిషనల్ కమిషనర్ రాంబాబు హితవు పలికారు, ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మూలన వలన సమాజంలో పిల్లలు అందరూ ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతారని తెలియజేశారు.

కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీకాంతం ,సూపర్వైజర్స్ ,పిల్లలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల కోసం ఎన్‌జిఓల చే రూ.50వేల విరాళం





– జిల్లా కలెక్టర్‌కు చెక్ అందజేసిన చోడగిరి,నెరుసు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన ఏపీ ఎన్జీవోస్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలిచిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ,జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్ ను కల్సి పూల మొక్క , మెమెంటో ఇచ్చి సత్కరించిన జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ కార్యదర్శి నెరుసు వెంకటరామారావు.ఈసందర్భంగా కలెక్టర్ ఎన్జీజివోస్ అధ్యక్ష, కార్యదర్సులుకు. టీమ్ అందరికి శుభాకాంక్షలు శుభాభినందనలు. తెలిపారు..అనంతరం కలెక్టర్ జాయింట్ కలెక్టర్‌లు ఏపీ ఎన్జీజివోస్ జిల్లా క్యాలెండర్‌ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలుకు ఎన్జీజివోస్ అసోసియేషన్ తరపున రూ.50వేల రూపాయలు చెక్‌ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఏలూరు తాలూకా అధ్యక్షుడు గొన్నూరి శ్రీధర్ రాజు.సెక్రెటరీ గంటా చంద్రశేఖర్.. ఎన్జీవోస్ నాయకులు కప్పల సత్యనారాయణ.. పూడి శ్రీనివాస్.. ఫణి కుమార్.. మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు.

## మారంపల్లి సమస్యలు పరిష్కారానికి : 'ఎమ్మెల్యే బొలిశెట్టి '



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** మారంపల్లి గ్రామానికి శాశ్వత రోడ్డు నిర్మిస్తామని, చిరకాలంగా ఉన్న సమస్యను పరిష్కరిస్తామని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.మారంపల్లి రైల్వే గేటువద్ద రైల్వే పైవంతన, రైల్వే అండర్ పాస్‌ల నిర్మాణానికి 'గతిశక్తి' పథకం ద్వారా అనుమతి మంజూరైన సందర్భంగా మంగళవారం రైల్వే ఉన్నతాధికారులతో కలిసి ఎమ్మెల్యే ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారంపల్లి గ్రామంకి శాశ్వతరోడ్డు, ప్రస్తుతం రైల్వే శాఖ అనుమతితో రైల్వే పైవంతెన, రైల్వే అండర్ పాస్ ల నిర్మాణం త్వరలో పూర్తి అవుతుందని తెలిపారు. చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నప్పటికీ గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలని ఆయన సూచించారు. ఆరు నెలల్లో పనులు పూర్తి చేసి గ్రామానికి శాశ్వత రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, తహసిల్దార్, ఎంపిడిఓ ప్రభుత్వ అధికారులతో పాటు అడపా ప్రసాద్, వాడపల్లి సుబ్బరాజు,తోట సూర్యనారాయణ, మిద్దె కనకారావు, గణేషు, మద్దిపాటి ధర్మేంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రూ.50 లక్షలతో ప్రహరీ గోడకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని బర్రింకలపాడు ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలకు సుమారు రూ.50 లక్షలతో నూతనంగా నిర్మాణం కాబోతున్న ప్రహరీ గోడ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. ఇటీవల జీలుగుమిల్లి నుండి పట్టిసీమ వరకు జాతీయ రహదారి నిర్మిస్తున్నాడంతో పాఠశాలకు ఉన్న ప్రహరీ గోడను తొలగించారు. మళ్ళీ పాఠశాలకు వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని 50 లక్షలు నిధులను మంజూరు చేసి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శంకుస్థాపన చేశారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తే నాణ్యమైన విద్యను పొందేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,టిడిపి అధ్యక్షుడు సుంకవల్లి సాయి, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు,కూటమి నాయకులు కుంజా రమేష్,నాలి శ్రీను, పద్దంవెంకటకృష్ణ, గూడ పాటి అరుణ్,కోలా మధు,బండారు అనిల్,కొప్పుల శ్రీకాంత్, కరిపోతుదావీదు,సాంబ, కోర్స దుర్గారావు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా సెక్రటరీగా 'ములకలపల్లి ' నియామకం పట్ల హర్షం



**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** గతంలో వేలేరుపాడు బీజేపీ మండల అధ్యక్షు లుగా పనిచేసిన ములకలపల్లి నరసిం హారావును జిల్లా ఎస్సీ మోర్చా సెక్రట రీగా జిల్లా పార్టీ నియమించినట్లు ఏలూరు జిల్లా బీజేపీ పార్టీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు బుర్రి శ్రీఖర్ ప్రకటించడం పై వేలేరుపాడు మండల బిజెపి పార్టీ నాయకులు మంగళ వారం హర్షం వ్యక్తం చేశారు.పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులను కలుపుకొని అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా నరసింహారావు పేర్కొన్నారు.ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. తనకు జిల్లా పార్టీలో మోర్చా సెక్రట రీగా నియమించిన బుర్రి శ్రీఖర్,జిల్లా అధ్యక్షులు చౌటిపల్లి విక్రమ్ కిషోర్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# నియోజకవర్గ అభివృద్ధికి రూ.150 కోట్లు వ్యయం : ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** నియోజకవర్గ అభివృద్ధికి 150 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేసామని శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మంగళవారంజీలుగుమిల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు గ్రౌండ్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి' కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో ఎమ్మెల్యే బాలరాజుకు అందించారు. వాటిలో అధికంగా భూసమస్యలు,పింఛన్లు,రేషన్,ఉపాధి హామీ,విద్యుత్,తాగునీరు, రహదారు లు, గృహనిర్మాణం తదితర సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శ్రద్ధగా విని, సంబంధిత శాఖల అధికారులను అక్కడికక్కడే ఆదేశిస్తూ ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని స్పష్టమైన సూచనలు చేశారు.

గడిచిన 15 నెలలకు సుమారు 150 కోట్లు నిధులు మంజూరు చేశారని అన్నారు. వాటితో రహదారులు, వాటర్ ట్యాంకులు, పాఠశాల భవనాలు, వంటి అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం సుమారు 6 కోట్ల రూపాయలు అందజేసినట్లు పేర్కొన్నారు ఇచ్చిన హామీలను నెరవేర్చి నూరు శాతం అభివృద్ధి సాధించామని పేర్కొన్నారు. ఈ జనవాణి కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్,ఎంపీడీవో వెంకటలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది,జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి,సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు,ఎంపీపీ కోర్స పోచమ్మ,సర్పంచ్‌లు చిర్రి జగదాంబ,వనమా రాంబాబు కూటమి నాయకులు కుంజా రమేష్,ఎంపీటీసీ నాలి శ్రీను,పద్దం వెంకటకృష్ణ,గూడపాటి అరుణ్,కోలా మధు,బండారు అనిల్,కొప్పుల శ్రీకాంత్,దావీదు,సాంబ,కోర్స దుర్గారావు మండలంలోని అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 31 వరకు పశు ఆరోగ్య శిబిరాలు : ఏడి శేఖర్ దొర



**– గోడ ప్రతులు ఆవిష్కరించిన కూటమి నాయకులు**

**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్ :** పశువుల ఆరోగ్య పరిరక్షణ ఉత్పాదకత పెంపు వ్యాధుల నివారణ లక్ష్యంగా 31 తేదీ వరకు పశుపాలక రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినట్లు పశుసంవర్ధక శాఖ ఏడి శేఖర్ దొర తెలిపారు ఈ సందర్భంగా స్థానిక పశు వైద్యశాల నందు కూటమి నాయకులు చేతుల మీదగా పశు ఆరోగ్య శిబిరాలను ప్రత్యేక ప్రచార గోడ పత్రికలను ఆవిష్కరించారు శేఖర్ దొర మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉదయం 8 గంటల నుండి పశు ఆరోగ్య శిబిరాలు జరుగుతాయని ఆయన అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొనిన రాష్ట్ర ఆర్గనైజింగ్ డైరెక్టర్ మేఘలాదేవి మాట్లాడుతూ పశు పాలక రైతుల పశువులు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ శిబిరాలలో పాలు ఇచ్చే పశువులు దూడలు గొర్రెలు, మేకలు, (పురుగు మందుల పంపిణీ) గొర్రెల మసూచి టీకాలు కోళ్లకు ,బాతులకు, టీకాలు వేయడం అలాగే ఉచిత వైద్య సేవలో అందించినట్లు తెలిపారు. రైతులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కూటమి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చోడి పిండి సుబ్రహ్మణ్యం ,చెప్పుల మధుబాబు, మేడిన కన్నయ్య, మానవత మండల అధ్యక్షుడు మందపాటి రామకృష్ణ, మన్నేడీ సాయిబాబా,నక్క బాబి తిలక్ , తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంపేటలో పశువైద్య శిబిరం




**చాట్రాయి,మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్నంపేట గ్రామంలో మంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పశు వైద్యులు బి శివ నాగేంద్రబాబు తెలిపారు.

ఈ శిబిరంలో 18 ఎదకు రాని,చూడు నిలవనీ పశువులను పరీక్షించి మందులు ఇచ్చినట్లు తెలిపారు.

32 దూడలకు, 65 పశువులకు నట్టల నివారణ మందులు అందించినట్లు తెలిపారు.

136 గొర్రెలకు బొబ్బి వ్యాధి నివారణ టీకాలు, 185 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు అందించడం జరిగింది.

పశు యాజమాన్య పద్ధతులపై అవగాహన, 85శాతం రాయితీతో ఇన్సూరెన్స్ పథకం గురించి రైతులకు అవగాహన కల్పించినట్లు డాక్టర్ బి. శివ నాగేంద్ర బాబు తెలియజేశారు.

# సిఎస్‌టిఎస్ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యతపై సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం




**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** ఛత్రపతి శివాజీ త్రి శత జయంతి ప్రభుత్వ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డా.ఎన్.ప్రసాద్ బాబు అధ్యక్షతన అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అనే అంశంపై సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. ప్రసాద్ బాబు మాట్లాడుతు ఆర్థిక అక్షరాస్యత అంటే డబ్బును సమర్థవంతంగా నిర్వహించడం, సమాచారంతో కూడిన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం అంతే కాక ఆర్థిక అక్షరాస్యత అంటే తెలియని లేదా ప్రమాదకరమైన పెట్టుబడుల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ డా.ఎమ్.మధు మాట్లాడుతూ డబ్బును దాచుకోవడం డబ్బును పెంచుకోవడానికి వివిధ మార్గాలను ఎంచుకోవడం సాధారణంగా జరిగే విషయం అని కాబ్బటి అందరూ తగిన జాగ్రత్తగా డబ్బు దాచుకునే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అర్థశాస్త్ర విభాగాధిపతి బి. శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఆర్థిక అక్షరాస్యత అనేది అవసరమని డబ్బు సంపాదించడంతో పాటు పెట్టుబడి పెట్టడం,పొదుపు అలవాట్లను కూడా అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణిత శాఖ విభాగ అధిపతి డా.సిహెచ్.బదరీ నారాయణ,కామర్స్ విభాగ అధిపతి డా. కే ఉత్తమ సాగర్,అర్థశాస్త్ర అధ్యాపకులు వి.హనుమంతరావు,ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

**– ఆసుపత్రిలో క్షతగాత్రులకు రాధాకృష్ణ పరామర్శ**



**తణుకు,మేజర్ న్యూస్ :** తణుకు సొసైటీ రోడ్డులో టీ కార్నర్‌లో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాద ఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పరిశీలించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించిన ఆయన వారికి అందుతున్న వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీ దుకాణాలతో పాటు రోడ్డు పక్కనే చిన్నపాటి వ్యాపారాలు చేసుకునే వారంతా ప్రభుత్వా నిబంధనలను అనుగుణంగా గ్యాస్ సిలిండర్లను వినియోగించాలని సూచించారు. గ్యాస్ సిలిండర్లు వినియోగించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. చాలా వ్యాపార సముదాయాల్లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు స్థానంలో డొమెస్టిక్ సిలిండర్లు వినియోగించడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. వ్యాపారస్తులు కచ్చితంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ వెంట తణుకు మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీ వాసవి మాతకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మద్దిపాటి



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** గ్రామంలో కొలువైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని కల్పించిందని శాసనసభ్యులు మద్దిపాటి అన్నారు. ఆలయానికి చేరుకున్న సందర్భంగా వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించి, గోపాలపురం నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా ప్రార్థించానన్నారు భక్తులందరికీ అమ్మవారి కృప ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, ఐక్యత, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలలకు స్టడీ మెటీరియల్ అందజేత



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గల అన్ని మున్సిపల్ హైస్కూల్స్‌కు ఎస్ ఎస్ ఎస్ స్టడీ మెటీరియల్‌ను. బి.ఆర్.ఎం.వి.ఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు. ఎస్.ఝాన్సీ లక్ష్మీభాయ్ ఆవిష్కరించారు,ఎస్టియు పట్టణ అధ్యక్షులు రాయపూడి. భవానీ ప్రసాద్ మాట్లాడుతు ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో విలువైందన్నారు. గత ఏడాది అందజేసిన స్టడీ మెటీరియల్ మోడల్ పేపర్స్ ద్వారా విద్యార్థులకు 95 శాతం మార్కులు రావడం జరిగిందని గుర్తుచేశారు. పట్టణ కార్యదర్శి దాసరి రాజకుమార్, ఎస్టియు,సభ్యులుపాఠశాల ఉపాధ్యాయులు పాల్గున్నారు.

# రహదారి ప్రమాదాల్లో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదు




**– మితిమీరిన వేగంతో వాహనాలు ప్రయాణించకుండా నిఘా పెట్టాలి**
**– జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ,జిల్లా కలెక్టర్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రహదారి ప్రమాదాల కారణంగా జిల్లాలో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా జాతీయ రహదారి వెంట గట్టి నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జాతీయ రహదారిపై వాహనాల మితిమీరిన వేగం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నియంత్రించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అతివేగంతో వెళ్లే వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.రహదారి ప్రమాదాలు నియంత్రణకు రహదారి భద్రత నియమాలపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగించాలని,పాఠశాల,కళాశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు.జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ హైవే పై రోడ్డు డిజైన్ లోపం కారణంగా కొన్ని ప్రాంతాలలో వాహనాలు కంట్రోల్ తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని సరిచేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని హైవే అధికారులను ఆదేశించారు. సమావేశంలో రవాణా శాఖ ఉప కమీషనర్ కృష్ణారావు, ఆర్డీవో శేఖర్,ఆర్ అండ్ బి ఎస్ ఈ రాజారత్నం, ట్రాన్స్కో ఎస్ఇ సాల్మన్ రాజు,జిల్లా ప్రజా రవాణా అధికారి షేక్ షబ్నాశీ, డిఇఓ ఎం. వెంకట లక్ష్మమ్మ, డిసిహెచ్ఎస్ పవతీచస్ డా. పాల్ సతీష్ కుమార్,జాతీయ రహదారుల సంస్థ అధికారులు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పారిజాత గిరిలో వైభవంగా శ్రవణా నక్షత్ర కళ్యాణం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మాఘమాస శ్రవణా నక్షత్ర సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కల్యాణోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అశ్వరావుపేట, రాజు పోతేపల్లి, జంగారెడ్డిగూడెం చెందిన పలువురు ఉభయదారులు వారి కుమారులు కుమార్తెల యొక్క వివాహం కోరుతూ ఈ కళ్యాణోత్సవాన్ని జరిపించుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ అల్లూరు రామకృష్ణ,కార్య నిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్ కల్యాణోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే 'చిర్రి'



**కొయ్యలగూడెం , రూరల్ మేజర్ న్యూస్ :** కన్నాయిగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కార్య సిద్ధి అభయ ఆంజనేయ స్వామి వారి సప్తమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో లక్ష చామంతుల అర్చన నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో, జేనసేన మండల అధ్యక్షుడు తోట రవి,గేలం భాస్కర్, మన్నిడి సాయి బాబ, నిమ్మగడ్డ రవీంద్ర మద్దుకూరి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## జింక్ లోపంపై రైతులకు పలు సూచనలు.



**ఉండి,మేజర్ న్యూస్:** వరి పంటపై వచ్చే జింకు లోపంపై రైతులకు సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రతాప్ జీవన్ మండల వ్యవసాయ అధికారి నిమ్మల శ్రీనివాస్ పలు సూచనలు చేశారు మంగళవారం వారు ఉండి మండలంలోని పెద్దపుల్లేరు, చిన్న పుల్లేరు, ఉండి తదితర గ్రామాల్లో పర్యటించి వరి పంటపై జింక్ లోపాన్ని గుర్తించడం జరిగింది ,రైతులంతా జింకు లోపాన్ని ముందుగానే గుర్తించి దానికి సంబంధించిన ఎరువులను ఐదు రోజుల నుండి ఏడు రోజుల వ్యవధిలో మూడుసార్లు తప్పనిసరిగా వాడాలని పొలంలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కాంప్లెక్స్ ఎరువులు ఆపి జింక్ సంబంధిత ఎరువులను వాడాలని వారు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఏఈఓ కే పరమ జ్యోతి వి ఏ ఏ శిరీష లావణ్య విఆర్వో శ్రీనివాస్ ఆయా గ్రామాల నీటి సంఘం అధ్యక్షులు కలిదిండి కృష్ణంరాజు నడింపల్లి సత్యనారాయణ రాజు మొత్త సత్యనారాయణ సుబ్బారావు తో పాటు రైతులు పాల్గొన్నారు.

## శ్రీ మద్ది ఆంజనేయస్వామికి తమలపాకులతో అష్టోత్తర పూజలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** గుర్వాయిగూడెం గ్రామం నందు శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దర్శనార్థం చుట్టు ప్రక్కల గ్రామాల నుండియే గాక సుదూర ప్రాంతముల నుండి అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామి వారి ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి,మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీస్వామి వారికి అత్యంత ప్రీతికరమైన తమలపాకులు (నాగవల్లీ దళములు)తో అష్టోత్తరం పూజలను, అన్నప్రాసనలు, వాహనం పూజలను ఆలయ అర్చకులచే నిర్వహించుకున్నారు. మంగళవారం శ్రీ స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన సుమారు 2125 భక్తులకు నిత్యాన్నదాన సత్రము నందు అన్నప్రసాద వితరణ జరిగింది.సాయంత్రం 5గం.ల వరకూ శ్రీ స్వామి వారి దేవస్థానమునకు వివిధ సేవల రూపేణా రూ.2లక్షల 4వేల337లు ఆదాయం వచ్చింది. శ్రీ స్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యములూ కలుగకుండా తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి చందన తెలిపారు.

## కళాశాల వద్ద బోర్ నిర్మాణం చేపట్టండి

**– ఎమ్మెల్యే బాలరాజుకు ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ వినతి**



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** కొయ్యలగూడెం గవర్నమెంట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు తలెత్తుతున్న నీటి సమస్య అధికంగా ఉండడంతో బోరు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యేను కలిసి వివరించినట్లు ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ పాత్రికేయులకు తెలిపారు. బాలరాజు స్పందిస్తూ రానున్న వేసవికాలం దృష్ట్యా విద్యార్థినీ విద్యార్థులకు ఏటువంటి నీటి సమస్య లేకుండా సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు బోరు నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు జనసేన మండల సెక్రెటరీ గోలిశెట్టి శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమంలో. ఉపాధ్యాయులు కడియపు శ్రీనివాస్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## 52 మంది పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ చేసిన రైస్ ఆఫ్ హోప్




**జంగారెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రైస్ ఆఫ్ హోప్ సంస్థ హెచ్ఐవి పాజిటివ్ పిల్లలకు,తల సేమియా సికిల్‌సెల్ 52మంది పిల్లలకు న్యూట్రిషన్ ,ఫుడ్ మెటీరియల్,నిత్యావసర సరుకులు,భోజనాలు ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమం నందు 42వేల రూపాయలు ఖర్చుచేశారు.ఈ కార్యక్రమంలో రైస్ ఆఫ్ హోప్ సభ్యులు బుద్దాల సురేష్,కన్నె అజయ్,రొక్కం సురేష్,శ్రీశ్రీ సతీష్,సభ్యులు పాల్గొన్నారు.
జంగారెడ్డిగూడెం ఏజెన్సీ లైన్స్ క్లబ్ సభ్యులు ప్రెసిడెంట్ లయన్ దాసరి శేషు కుమార్,వైస్ ప్రెసిడెంట్ కొండపల్లి పండు లయన్,కాకర్ల వీరభద్రరావు లయన్,మద్దిపాటి నాగేశ్వరరావు లయన్,జెడ్‌సి కస్సం హనుమంత రావు లయన్,విజయకుమార్ రాజు లయన్,మారుమూడి మధు లయన్,కండవల్లి ఆశీర్వాదం లయన్ ,కనకళ్ల రామ్ బ్రహ్మం ,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్,రహదారులు,ఆర్‌వోబి భూసేకరణ పనులపై సమీక్ష



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్లోని జిల్లా కలెక్టరు ఛాంబరు నుండి మంగళవారం పోలవరం ఆర్ అండ్ ఆర్,యంయస్ యంఇ పార్కుల ఏర్పాటుకు భూసేకరణ,జాతీయ రహదారులు,ఆర్‌వోబి పనులకు భూ సేకరణ,4జి మొబైల్ టవర్ల ఏర్పాట్లు, తదితర అంశాలపై అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి భూములు అందించిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా భూమికి భూమి,ఆర్ అండ్ ఆర్ కాలనీలు నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు,తదితర పనులకు గాను మిగిలిన భూసేకరణ పూర్తిచెయ్యాలని ఆదేశించారు. భూ సేకరణ కోసం భూమిని గుర్తించిన తర్వాత ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. భూములు గుర్తించిన తర్వాత ఆయా రైతులతో ఆర్డీవో, డిఎస్పి అధికారులు చర్చించి వారి సమక్షంలో గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. భూములకు పరిహారాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు చెల్లించటానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. యంయస్ యంఇ పార్క్ ల ఏర్పాటుకు భూసేకరణ పనులు చేపట్టాలన్నారు.జాతీయ రహదారులు భూ సేకరణ వేగవంతం చేసి నిర్మాణ పనులకు భూములు అప్పజెప్పాలని అన్నారు.బియస్ యన్ యల్ లకు 4జి మొబైల్ టవర్ ఏర్పాట్లకు మంజూరుకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలన్నారు.జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న,ఆర్డీవోలు యం.అచ్యుత అంబరీష్, యంవి.రమణ, సంబంధిత అధికారులు వారి వారి కార్యాలయం నుండి పాల్గొన్నారు.

# పోలవరంలో రెండో రోజు పర్యటించిన విదేశీ నిపుణుల బృందం





**పోలవరం,మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్ట్ లో విదేశీ నిపుణుల బృందం రెండో రోజు పర్యటించింది. విదేశీ నిపుణులు సీన్ హించిబెర్గర్ ,డేవిడ్ బి పాల్ ,జియాన్ ఫ్రాంకో డి సీకోలతో పాటు కేంద్ర జల వనరుల శాఖలోని వివిధ విభాగాల సీనియర్ అధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. రెండో రోజు మధ్యాహ్నం వీరు మెయిన్ డాం గ్యాప్ 1లో మట్టి పటిష్టత ఎలా ఉందొ పరిశీలించారు. ఇప్పటికి మట్టిని గట్టి పరిచిన ప్రాంతంలో కొంత మేర తవ్వి అక్కడ గట్టి దనం ఎలా ఉందొ లోపలకు దిగి పరిశీలించారు. మరో చోట బంక మట్టిని వేసి దానిని పటిష్ట పరిచే తీరును పరిశీలించారు. బంక మట్టి పరిచి రోలర్ తిప్పిన తరువాత ఎంత మేర గట్టి పడుతుందో చూసారు. అంతకు ముందు కేంద్ర, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ఎం ఈ ఐ ఎల్ ప్రతినిధులతో సమావేశమై తొలి రోజు ఫీల్డ్ లో తమ దృష్టికి వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. గ్యాప్ 2 ఆకృతులపై చర్చించారు.రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారు ఎం వెంకటేశ్వర రావు, ఈ ఎన్ సి కె నరసింహమూర్తి, పోలవరం ప్రాజెక్ట్ ఎస్ ఈ ఆర్ రామచంద్ర రావు, ఎం ఈ ఐఎల్ జనరల్ మేనేజర్ ఏ గంగాధర్,డిప్యూటీ జనరల్ మేనేజర్ మురళి పమ్మి తదితరులు అంతర్జాతీయ నిపుణుల బృందంతో పాటు కేంద్ర జలవనరుల శాఖ అధికారులకు వివరాలు అందించారు.వారి వివరాలతో పాటు తాము ఫీల్డ్లో సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించుకొని సందేహాలు తీర్చుకున్నారు.

## ప్రత్యేక పారిశుద్ధ్య పనులు పరిశీలించిన సీఈఓ



**లింగపాలెం మేజర్ న్యూస్:** లింగపాలెం మండలంలోని కల రాయన గూడెం, పాచ్చానగరం గ్రామ పంచాయతీలను మంగళవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎం శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. బ్లీచింగ్ చల్లుట, మురుగు కాలువలు, త్రాగునీటి ట్యాంకులు శుభ్రం చేయించుట, చెత్త కుప్పలను తొలగించుట, దోమల మందు ఫాగింగ్ చేయించుట మొదలగు తదితర పనులను చేపట్టారు. గ్రామ ప్రజలను కలిసి పారిశుద్ధ్య పనులపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు పారిశుద్ధ్యం ఆరోగ్య అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో కే వాణి, డిప్యూటీ ఎంపీడీవో ఏ సుందరి, పంచాయతీ కార్యదర్శులు, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ఎస్ ప్రభుదాస్, పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలింతకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలి : ఎమ్మెల్యే బడేటి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా 14 రోజుల క్రితం డెలివరీ అయిన ఓ బాలింతకు సరైన విధంగా కుట్లు వేయకపోవడంతో అవి విడిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమాచారం అందుకున్న ఏలూరు ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బడేటి చంటి స్వయంగా ఆసుపత్రికి చేరుకుని బాధిత మహిళను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, వెంటనే మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.అవసరమైన అన్ని పరీక్షలు చేసి, నిపుణుల పర్యవేక్షణలో చికిత్స అందించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్లక్ష్యానికి తావులేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.వైద్యుల నిర్లక్ష్యం నిరూపితమైతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# డిప్యూటీ మేయర్ పదవికి పప్పు ఉమామహేశ్వరరావు రాజీనామా

**ఏలూరు, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరావు తన పదవికి రాజీనామా చేశారు. 30 వ డివిజన్ కార్పొరేటర్ పప్పు ఉమామహేశ్వర రావు తన వ్యక్తిగత కారణాలచే డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ కు సోమవారం తన రాజీనామా లేఖను అందజేశారు.రాజీనామా ఆమోదిస్తూ తదుపరి ప్రక్రియ పూర్తి చేయాలని మేయర్ నూర్జహాన్ కమిషనర్ ఏ భానుప్రతాప్ కు లేఖ పంపారు.

## గాత్రకచేరిలో ప్రతిభ కనబరిచిన చిన్నారులు రేణు, శ్రీవైష్ణవి,చిక్కాల సుస్మిత



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఇందుపల్లిలో శ్రీ సవిత్రు కళావేదిక లో జరిగిన గాత్రకచేరిలో చిక్కాల సుస్మిత బృందం సంగీత కచేరి నిర్వహించి ఆహుతులను అబ్బుర పరిచారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి గూడెంకు చెందిన అపర్ణ ప్రసాద్ మనుమరాలు రేణు శ్రీవైష్ణవిలు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారు. సోమవారం రాత్రి జరిగిన ఈ కచేరీలో ఐదుగురు చిన్నారులతో కూడిన ఈ బృందంలో రేణు,శ్రీవైష్ణవి, ఇసాన్, యశస్వి పాల్గొనడం వారి ప్రతిభ కనబరచటం పలువురు అభినందించారు. వయోలిన్ పాలపత్రి ఆంజనేయ శాస్త్రి, మృదంగం జి టీ లక్ష్మీకాంత్ ఈ కచేరీకి ప్రాణం పోశారు

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలుపుదల : ఈఈ మధు కుమార్



**నరసాపురం,మేజర్ న్యూస్:** 33/11 కేవీ నరసాపురం ఓల్డ్ ఎస్.ఎస్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఉన్న11 కె.వి నరసాపురం టౌన్ 1, నరసాపురం టౌన్2 ఫీడర్స్ పై 33 కే వి ఇంటర్‌లింకింగ్ లైన్ పని చేయుట కుబుదవారం విద్యుత్ నిలుపుదల చేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధు కుమార్ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12గంట వరకు రాయపేట,మొగుల్తూరు రోడ్డు,టాక్సీ స్టాండ్ ఏరియా,బస్ స్టాండ్ ఏరియా,జసికిలి స్కూల్ ఏరియా దేవుని తోట,సబ్ కలెక్టర్ బంగాళా ఏరియా,మున్సిపల్ ఆఫీసు రోడ్డు,మూడు బొమ్మల సెంటర్,క్రిస్టియన్ పేట,కప్పల పేట గవ్వ హాస్పిటల్ ఏరియా,వేయవర్స్ కాలనీ,హౌసింగ్ బోర్డు కాలనీ,యసర్ నగర్,లకే పార్క్ మెరక గూడెం ఏరియాలకు సరఫరా నిలిచి వేస్తున్నట్టు ఆయన తెలిపారు.వినియోగదారులు సహకరించవలసింది గా మధు కుమార్ కోరారు.

## కొప్పర్రులో హరిదాసుకు సత్కారం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** జనవరి నెల ప్రారంభం అయ్యిందంటే గ్రామీణ ప్రాంతాల్లో హరిదాసులు సందడి చేస్తారు. ఇంటింటికి తిరుగుతూ హరి నామ సంకీర్తనలు పాడుతూ ప్రజలను ఆహ్లాద పరుస్తారు. సంక్రాంతి మూడు రోజులు వేకువ జామునే ఇంటింటికి తిరుగుతూ మరింత సందడి చేస్తూ గ్రామాలలో మంచి వాతావరణం తీసుకువస్తారు. అటువంటి హరిదాసుని మండలంలోని కొప్పర్రు గ్రామంలో గల శ్రీ సీతారామ దేవస్థానం నందు.ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సత్కరించారు. మంగళవారం గ్రామస్తుల సమక్షంలో హరిదాసు కు పాదాభివందనం చేసి ఘనంగా సత్కరించారు.

## వెంప మత్యకారుల ఆత్మీయ సమావేశంలో కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజు



**భీమవరం/నర్సాపురం,మేజర్ న్యూస్:** మండలంలోని దుర్గాపురం వేంప గ్రామం మత్స్యకార నాయకులతో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హాల్, వలలు, వాహనాలు కావాలని, అలాగే దుర్గమ్మ గుడి దగ్గర ఉన్న కాలువ రెండు వైపులా ప్రక్షాళన చేయాలని మత్స్యకారులు కోరారు. దుర్గాపురం వేంప గ్రామం ఫిషరీస్ సంఘాన్ని తీరప్రాంతంగా ప్రకటించాలని, లైసెన్సులు చేయించాలని కోరారు. స్థానిక వేంప గ్రామ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలు పరిష్కరిస్తానని పెద్దిరాజు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నాగిడి తాతాజీ, పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ బొమ్మిడి మధుసూదన్ రావు, ఎఫ్ డి ఓ లావణ్య, సంఘం ప్రెసిడెంట్ కొప్పాడి పెద్దిరాజు, తిరుమాని విజయ్ కుమార్, బర్రి శ్రీనివాసరావు, పొన్నాల ఏడుకొండలు, పోతబత్తుల వెంకటేష్, తిరుమాని రాకేష్ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి స్టడీ మెటీరియల్ ఉపయోగం : సొసైటీ చైర్మన్ మోరంపూడి



**చాగ్రాయి, మేజర్ న్యూస్** పదో తరగతి విద్యార్థులకు స్ఫూర్తి స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగమని చనుబండ సొసైటీ చైర్మన్ మోరంపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం చనుబండ హైస్కూల్లో ప్రేరణ స్ఫూర్తి స్టడీ మెటీరియల్సు విద్యార్థులకు అందజేశారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచడానికి కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో మంచి ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాథ్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నెక్కలపు వెంకటేశ్వరరావు, పెద్ద చెరువు సాగునీటి సంఘం వైస్ చైర్మన్ గవర వెంకటేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

# రథ సప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించాలి



– భక్తులకు సౌకర్యాలు పక్కాగా నిర్వహించాలి : మంత్రి పార్థసారథి

**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి గ్రామంలో కొండపై వేంచియున్న శ్రీ శ్రీ శ్రీ శోభనాచలవ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ఆలయ కమిటీ సభ్యులతో జరగబోయే రథసప్తమి కార్యక్రమ పనుల వివరాల పై సమీక్షా సమావేశాన్ని మంగళవారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సారథి మాట్లాడుతూ జరగబోయే రథ సప్తమి వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఘనంగా నిర్వహించాలని అన్నారు.ముఖ్యంగా దర్శనం కోసం వచ్చే భక్తులకు త్రాగునీరు, అల్పాహారం, భోజన సదుపాయాలు, మెడికల్ క్యాంపు,శానిటేషన్,ట్రాఫిక్ నిబంధనలు, అన్నీ దగ్గరుండి ఇటు కమిటీ సభ్యులు, అటు ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి రథ సప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు.భక్తులకు కావలసిన అన్ని సదుపాయాలు, సౌకర్యాలు ఆటంకం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. పోలీసు,రెవిన్యూ, వైద్య, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, దేవాదాయ శాఖ, వారు నిరంతర పర్యవేక్షణతో సమన్వయంతో పనిచేసి, వేడుకలు దిగ్విజయంగా నిర్వహించాలని,మెడికల్ క్యాంపు, త్రాగునీరు స్టాల్స్, అల్పాహార స్టాల్స్ నాణ్యత ప్రమాణాలు పాటించి భక్తులకు మెరుగైన సేవలుఅందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నక్కనబోయిన వేణు, ప్రధాన కార్యదర్శి కొల్లిపర సాంబశివరావు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు అన్నే విజయ లక్ష్మి, టౌన్ పార్టీ అధ్యక్షులు పామర్తి నరసింహారావు,చిట్టినేని శివరామకృష్ణ, మదుపల్లి గోపాల్, ఎస్ ఎస్ బాబు, చౌటపల్లి విక్టర్ బాబు,నల్లజాల హరిబాబు తదితర కూటమి నాయకులు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి ద్వారా అవసరార్థులకు తక్షణ వైద్య సేవలు





– టిడిపి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** అవసరార్థులకు తక్షణ వైద్యసేవలు అందించడంతో పాటు వారికి ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఇదేక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆపన్నులను ఆదుకుంటున్నామని ఆయన వెల్లడించారు. ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతోన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి పంపిణీ చేశారు. మొత్తం 19 మందికి మంజూరైన 6లక్షల, 97వేల,991 రూపాయల చెక్కులతో పాటూ, 4లక్షల, 71వేల, 118 రూపాయల విలువైన రెండు ఎల్‌వోసి కాపీలను బాధితులకు అందజేసిన ఆయన వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టలరని వెల్లడించారు. దానిలో భాగంగానే ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఇప్పటివరకూ 441 మందికి 4కోట్ల, 30లక్షల, 79వేల, 979 రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, క్లస్టర్ ఇంచార్జులు, డివిజన్ ఇంచార్జులు, వివిధ హోదాలలో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత నిబంధనలు పాటించాలి



– అవగాహన ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:**చిన్న నిర్లక్ష్యమే కుటుంబంలో తీవ్ర విషయానికి కారణం అవుతుందని రహదారి భద్రతా పై ప్రమాణాలు పాటిస్తే అంతా క్షేమంగా ఉంటారని శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో 37వ జాతీయ రహదారి భద్రతమాసోత్సవాల లో భాగంగా జీలుగుమిల్లిలో అవగాహన ర్యాలీలో వాహన చోదకులకు భద్రతపై ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వాహన చోదకులు, యువత, ప్రజలతో కలిసి రహదారి భద్రతపై నినాదాలు చేస్తూ ర్యాలీ ముందుకు సాగింది. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదు, మద్యం సేవించి వాహనం నడపరాదు, ట్రాఫిక్ నిబంధనల ను కచ్చితంగా పాటించాలంటూ ఎమ్మెల్యే బాలరాజు ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు అనేక కుటుంబాలను విషాదంలోకి నెట్టేస్తున్నాయని చిన్న నిర్లక్ష్యమే ప్రాణ నష్టానికి దారితీస్తుందని అన్నారు.ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని, ఇది చట్టం మాత్రమే కాకుండా ప్రాణాలను కాపాడే భద్రతా కవచమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి,సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు,కూటమి నాయకులు కుంజా రమేష్, నాలి శ్రీను, పద్దం వెంకటకృష్ణ, గూడపాటి అరుణ్, కోలా మధు, బందారు అనిల్, కొప్పుల శ్రీకాంత్, దావీదు, సాంబ, కోర్స దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌కు మరొక అవార్డు



**భీమవరంమేజర్ న్యూస్ :** ఈ నెల 25న నిర్వహించే 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అవార్డులను అందజేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియల్లో ఉత్తమ చర్యలను చేపట్టిన వివిధ జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులను ఎంపిక చేయడం జరిగింది.దీనిలో పశ్చిమగోదావరి జిల్లాలో అత్యధిక ఓటర్ల నమోదుకు తీసుకున్న ఉత్తమ చర్యలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం పశ్చిమగోదావరి కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి చదలవాడ నాగరాణి ని "ఉత్తమ ఎన్నికల విధానాల అవార్డులు, 2025" కు ఎంపిక చేయడం జరిగింది.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జనవరి 25 ఉదయం 11గంటలకు నిర్వహించనున్న కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి చదలవాడ నాగరాణి ఈ అవార్డును స్వీకరించనున్నారు. మొత్తం 12 జిల్లాలను వివిధ విభాగాలలో ఎంపిక చేయగా అత్యధిక ఓటర్ల నమోదు విభాగంలో ఒక్క పశ్చిమగోదావరి జిల్లా ఎన్నికల అధికారిని మాత్రమే ఎంపిక చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్‌ను అభినందించిన వారిలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

## విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు : ప్రభుత్వ విప్ నాయకర్



**నరసాపురం, మేజర్ న్యూస్ :** పట్టణ అభివృద్ధిపై ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు విస్తృత సమావేశం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో విస్తృత సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలో రోజువారీ చెత్త తరలింపులో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఎమ్మెల్యే నాయకర్ ఆదేశించారు. పట్టణంలో పేరుకుపోయిన చెత్తను ప్రతిరోజూ తప్పనిసరిగా డంపింగ్ యార్డుకు తరలించాలని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డు సమస్యపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి తక్షణమే శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు.పట్టణ అభివృద్ధి పనులకు సంబంధించి కౌన్సిల్ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తే, ప్రభుత్వం తరఫున తానే స్వయంగా మాట్లాడి పట్టణ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ హామీ ఇచ్చారు.నరసాపురం పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు పాలిథిన్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించి, అన్ని వర్గాల్లో ప్లాస్టిక్ రహిత నరసాపురంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, అధికారులు జనసేనటీడీపీబీజేపీ నాయకులు, కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

## నడివీధి ముత్యాలమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మాధవ నాయుడు



**మొగల్తూరు, మేజర్ న్యూస్:** గ్రామంలోని శ్రీ నడివీధి ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు దర్శించు కున్నారు.

అనంతరం జరిగిన అన్న సమారాధనలో ఆయన పాల్గొన్నారు.పట్టణంలో శ్రీ వసువులమ్మ, మహాలక్ష్మమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా అమ్మవార్లను మాధవ నాయుడు దర్శించుకున్నారు.